క్లుప్తంగా

మధ్యాహ్న భోజనంలో నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలి

సీఎస్‌పురం(పామూరు): మధ్యాహ్న భోజనంలో నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలని ఎంఈఓ రాజాల కొండారెడ్డి అన్నారు. సీఎస్‌పురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను మంగళవారం ఆయన తనిఖీచేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ పలుసూచనలు చేశారు. జీఎస్టీ తగ్గింపుద్వారా విద్యార్థులకు మేలు ఇన్‌చార్జ్ హెచ్‌యం శ్రీనివాసులు పాల్గొన్నారు.

వ్యాయామంతో ఆరోగ్యకర జీవనం

సీఎస్‌పురం(పామూరు): శ్వాస వ్యాయామంతో విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవనం పొందవచ్చని ఎంఈఓ జె.ప్రసాదరావు అన్నారు. స్థానిక కేజీబీవీ విద్యాలయంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ప్రత్యేక అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో శ్వాస వ్యాయామం చేయించారు. కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపాల్ షేక్. రేష్మ, సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం



మాట్లాడుతున్న ఎంపీడీఓ కృష్ణారావు

పీసీపల్లి: సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ఆశావర్కర్లపై ఉందని ఎంపీడీఓ కృష్ణారావు అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో జరిగిన ఆశావర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటింటికీ తిరిగి జ్వరపీడితులను గుర్తించాలని సూచించారు. జ్వరాలు ఎక్కువగా ఉంటే వైద్య శిబిరం నిర్వహించాలని సూచించారు.

పీసీపల్లి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ కృష్ణారావు అన్నారు. మండల పరిధిలోని గుదేవారిపాలెం ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ను పరిశీలించారు. తడిచెత్త, పొడిచెత్తను వేరు చేసి ఎరువులుగా తయారు చేసుకోవాలన్నారు.



ప్రారంభానికి ఎదురుచూస్తున్న పామూరు 4వ రైతుసేవాకేంద్ర భవనం



ప్రారంభానికి ఎదురుచూస్తున్న పామూరు 4వ ఆరోగ్యమందిర్

ఎదురుచూపులు ఇంకెన్నాళ్లు..!

- ప్రారంభానికి ఎదురుచూస్తున్న సచివాలయ భవనాలు
- పూర్తయి కొన్ని, పూర్తికాక మరికొన్ని నిరుపయోగంగా భవనాలు
- కూటమి ప్రభుత్వ తీరుపై సర్వత్రా విమర్శలు



ప్రారంభానికి ఎదురుచూస్తున్న పామూరు 3, 4, సచివాలయ భవనాలు

పామూరు:

మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య పాలనకు కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తోంది. ప్రభుత్వ పాలన ప్రజల వద్దకే తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. ఈసచివాలయాలద్వారా నాడు మొత్తం సుమారు 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన 540 రకాల సేవలను అందించడమే లక్ష్యంగా సచివాలయాలు ఏర్పాటుచేసి వలంటీర్లద్వారా పథకాలను సైతం ఇళ్లవద్దకే చేర్చారు. కాగా నాడు సచివాలయ వ్యవస్థ ప్రారంభంలో అద్దెభవనాల్లో సచివాలయ భవనాలు ఏర్పాటుచేశారు. ఆ తరువాత భవనాల నిర్మాణాలు చేపట్టి కొన్ని సొంతభవనాల్లోకి మార్చగా నూతన భవనాల్లో సచివాలయ సేవలు అందిస్తున్నారు. కాగా నాడు మరికొన్ని నిర్మాణం పూర్తికాగా ఎన్నికల కోడ్‌రావడంతో భవనాల ప్రారంభోత్సవం నిలిచిపోయింది. కాగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 15 మాసాలు దాటినా నిర్మాణాలు పూర్తయిన భవనాల ప్రారంభాన్ని విస్మరిస్తోంది. పామూరుతోపాటు మండలంలో మొత్తం 19 సచివాలయాలు ఉండగా వీటిలో అధిక శాతం నిర్మాణాలు పూర్తికాగా మరికొన్ని సచివాలయ భవనాల నిర్మాణాలు మధ్యలో నిలిచిపోయాయి. నిర్మాణాలు పూర్తయి ఏడాదిన్నర కావస్తున్నా నేటికి కొన్ని భవనాలు ప్రారంభానికి నోచుకోలేదు. పామూరులో మొత్తం 4 సచివాలయాలు ఉండగా ఒకటవ సచివాలయంలోనే కింద, పైన 1, 2, 3, 4 సచివాలయ సేవలు, పక్కన ఉన్న పాడుబడ్డ వైద్యశాల భవనంలో మరికొన్ని సేవలు అందిస్తున్నారు.

ప్రారంభించేదెప్పుడు..?

3, 4, సచివాలయ భవనాలను స్థానిక రెవెన్యూ కార్యాలయం పక్కనే ప్రభుత్వ కార్యాలయాల సముదాయం ప్రాంతంలో నిర్మించారు. వీటి నిర్మాణం పూర్తయి ఏడాదిన్నర దాటిపోయినా నేటికి వాటిని ప్రారంభించకపోవడంతో నిరుపయోగంగా ఉండటమే కాకుండా కార్యాలయ డోర్లు, కిటికీలు శిథిలావస్థకు చేరాయి. కిటికీల అద్దాలు గుర్తుతెలియని వ్యక్తులు పగులగొట్టడంతో ఆస్తినష్టంకూడా ఏర్పడింది. ఇదిలా ఉంటే ఒకే కార్యాలయంలో ఇరుకుగా సేవలు అందించేందుకు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉంటే 2వ సచివాలయ భవనం నిర్మాణం అర్ధంతరంగా నిలిచిపోగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది.

అన్ని కేంద్రాలదీ అదే పరిస్థితి..

పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, రైతులకు సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేసిన రైతు సేవాకేంద్రాలుకూడా కూటమి ప్రభుత్వ చిన్నచూపుతో ప్రారంభానికి నోచుకోవడంలేదు. పామూరులో సచివాలయం 4 పరిధిలో రైతుసేవాకేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణం పూర్తయి ఏడాదిన్నర దాటినా నేటికీ అవి ప్రారంభానికి నోచుకోకపోగా రాత్రిళ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి. వాటి పక్కనే సచివాలయం-3కి సంబంధించి ఆరోగ్యమందిర్, రైతుసేవాకేంద్రం నిర్మాణ పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. నిర్మాణ పనులు నిలిచిపోయిన భవనాల నిర్మాణాలను పూర్తచేయకపోగా, పూర్తయిన భవనాలను ప్రారంభించి ప్రజలకు సేవలు అందుబాటులోకి తేకపోవడం ప్రజలపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధిని ప్రశ్నిస్తోంది.

> **పూర్తయిన భవనాలను ప్రారంభించాలి:**
>
> 
>
> పామూరుతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సచివాలయ భవనాలు, రైతుసేవాకేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్‌లు పూర్తయ్యాయి. నిర్మాణాలు పూర్తయిన భవనాలను తక్షణం ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు అందించాలి. పూర్తికాని భవనాలను త్వరితగతిన పూర్తిచేయాలి.
>
> **పోతల ప్రభాకర్,** సీపీఐ మండల కార్యదర్శి, పామూరు

వైఎస్ జగన్‌ను కలిసిన కదిరి, చింతలచెరువు





వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకుడు కదిరి బాబురావు, పార్టీ సీఈసీ సభ్యుడు చింతలచెరువు సత్యనారాయణరెడ్డిలు తాడేపల్లి కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. – కనిగిరిరూరల్:

మొక్కుబడిగా మున్సిపల్ సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, పక్కన చైర్మన్ గఫార్

కనిగిరిరూరల్: మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మంగళవారం మొక్కుబడిగా ముగిసింది. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడారు. తొలుత మున్సిపాలిటీలోని 20 వార్డులను 28 వార్డులుగా అప్‌గ్రేడ్ (పునర్ ప్రతిపాదన) చేస్తూ చేసిన వార్డు విభజన ప్రక్రియ అంశంపై సమావేశం జరిగింది. మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారుల వార్డుల విభజన ప్రక్రియ చేస్తున్న విధానంపై ప్రస్తుత కౌన్సిల్ సభ్యులతో కనీస చర్చ జరపలేదు. నేరుగా మున్సిపల్ సమావేశంలో అజెండా పెట్టి కౌన్సిల్‌లో సభ్యులకు ప్రొజెక్టర్ ద్వారా వివరించారు.

రూ.5.24 బడ్జెట్‌కు ఆమోదం

3నెలల తర్వాత నిర్వహించిన మున్సిపల్ సమావేశంలో 57 అంశాలతో పాటు మరో 5 టేబుల్ అజెండాలు పెట్టి తీర్మానం చేశారు. దీనికి సంబంధించి రూ 5.24 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం అధికారులు తెలిపారు. ఇందులో అత్యధికంగా వాటర్ సప్లయ్, పైప్‌లైన్ మరమ్మత్తులు, వీధిలైట్లుకు నిధులు కేటాయింపు జరగడం గమనార్హం. వార్డుల్లో వీధిలైట్లు, పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పలువురు సభ్యులు తెలిపారు. 14వ వార్డులోని కొన్ని వీధుల్లో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని, పారిశుధ్య చర్యలు చేపట్టాలని కౌన్సిలర్ దేవకి సత్యావతి తెలిపారు. వార్డులో కనీసం వీధిలైట్లు వెలగడం లేదని, చెత్త తీయకపోవడంతో దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయని 20వ వార్డు కౌన్సిలర్ దీప చెప్పారు. 12వ వార్డులో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ శ్రీరాం సతీష్ అడిగారు. మున్సిపల్ కమిషనర్ పిల్లి కృష్ణ మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

దిగజారుతున్న పొగాకు కనిష్ట ధరలు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో పొగాకు కనిష్ట ధరలు రోజురోజుకు దిగజారిపోతున్నాయి. మంగళవారం నిర్వహించిన వేలంలో కనిష్ట ధర రూ.80 పలికిందని నిర్వహణాధికారి సునీల్‌కుమార్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని కామేపల్లి,పచ్చవ గ్రామాలకు చెందిన రైతులు 1179 బేళ్లను వేలానికి తీసుకురాగా 1044 బేళ్లను కొనుగోలు చేసి 135 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.315, సరాసరి ధర రూ.223.20గా నమోదైంది.

కార్యకర్తలను ఇబ్బంది పెడితే ఊరుకోం

- అన్యాయానికి గురైన పార్టీ శ్రేణుల కోసమే డిజిటల్ బుక్
- వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్



డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణలో దద్దాల, ఇతర నేతలు

కనిగిరిరూరల్: కూటమి పాలనలో అన్యాయానికి గురైన పార్టీ శ్రేణులు, సామ్యా ప్రజల కోసమే పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్‌ను ప్రవేశపెట్టారని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం చైర్మన్ అబ్దుల్‌గఫార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై, ప్రజలపై అన్యాయంగా కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడినా, ఇబ్బందులు పెట్టినా వారు భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి విస్మరించి కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఘాటుగా విమర్శించారు. 16 నెలల కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు. కూటమి ప్రభుత్వ దుష్ట పాలనను ప్రజలను గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెప్తారన్నారు. అప్రజాస్వామికంగా, అన్యాయంగా, ఏకపక్షంగా వ్యవహరిస్తున్న అధికారులపై భవిష్యత్‌లో చర్యలు ఉంటాయన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ఎవరికి అన్యాయం జరిగిన డిజిటల్ బుక్ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, గంగసాని హుస్సేన్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, జి.బొర్రారెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, ఎస్ మోహన్‌రెడ్డి, జి. ఆదినారాయణరెడ్డి, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, డాక్టర్ రసూల్, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, ఆయిమ్ల నాగమణి, అబ్రహం లింకన్, చింతంగుంట్ల కిషోర్, మితికల గురవయ్య, వెంకటేశ్వర్లు చౌదరి, పాశం కొండయ్య, ఎస్‌కే రహీం, మూలే గోపాల్‌రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, ముల్లంగి శ్రీహరిరెడ్డి, సిద్ధారెడ్డి, సిగా కృష్ణారావు, వై నాగూర్ యాదవ్, రామనబోయిన శ్రీను, తాతపుడి సురేష్, ఏటీఆర్ తిరుపతిరెడ్డి, తాతపుడి నాని, శ్యామల సాంబిరెడ్డి, వై దేవరాజ్, షకీలా, భారతి, సుస్మిత, ఇండ్లా భాను పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సంఘ నాయకులు

పామూరు: వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకిసంఘం, వాల్మీకి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సుర్తినేని ప్రసాద్ అధ్యక్షతన మంగళవారం స్థానిక డీవీ పార్కులో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు చల్లా సుబ్బారావు, నల్లబోతుల నాగేశ్వరరావు, తూరెడ్డి వెంకటేశ్వర్లు, బొమ్మన శ్రీనివాసులు, ఎస్ రమణయ్య, శీలం గురవయ్య, పిక్కిలి మస్తానయ్య, రాఘవులు, మీసాల రామయ్య, మండ్లా రమణయ్య, మల్లికార్జున, జి.నరసింహులు పాల్గొన్నారు.

కనిగిరిరూరల్: వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు అన్నారు. వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను బీసీ సంఘాలు, వాల్మీకి బోయ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గార్లపేట రోడ్డులోని వాల్మీకి విగ్రహానికి వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ, వాల్మీకి బోయ సంఘాల నాయకులు ఈర్ల విజయ రామరాజు, దేవరాజు గట్టు శివ కాశయ్య, బొప్పరాజు వెంకట సుబ్బారావు, వల్లెపు వెంకటేశ్వర్లు, గడ్డి నరసింహులు, చింతలపూడి తిరుపాలు, వెంకట సుబ్బులు, నల్లబోతుల చిన్న నారాయణ పాల్గొన్నారు.

సీజేఐపై దాడి హేయమైన చర్య



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మస్తాన్

కొండపి: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆర్.గవాయిపై మతోన్మాదుల దాడి హేయమైన చర్య అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కేజీ మస్తాన్ అన్నారు. దాడిని ఖండిస్తూ స్థానిక బస్టాండ్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రజాస్వామ్యవాదులు ప్రజలు మతోన్మాద వాదులను ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను ఖండించి భారత రాజ్యాంగ హక్కులను కాపాడించిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. సీఐటీయూ నాయకులు వై.రూబేను, బ్రహ్మయ్య, సుబ్బారావు, బి.బ్రహ్మయ్య, కళావతి, శ్రీనివాసులు, కోటిరెడ్డి పాల్గొన్నారు.

టంగుటూరు: సీజేఐపై దాడికి పాల్పడిన మతోన్మాద, మనువాద న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్‌యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం టంగుటూరు బొమ్మల సెంటర్లో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు టంగుటూరు రాము, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేసుపోగు మోజెస్, గద్దం సాల్మన్, జి. అంకయ్య, ఎం యానాది, డి. తిరుమలరావు, టి.పాపారావు పాల్గొన్నారు.

వైవీ, సజ్జలను కలిసిన డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి

సింగరాయకొండ: వైఎస్సార్‌సీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమితులైన డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి మంగళవారం తాడేపల్లిలో రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిని కలుసుకున్నారు. పదవి రావటానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. పార్టీ రాష్ట్ర నాయకులు చొప్పర వెంకన్న, షేక్ అల్లా, హనుమంతరావు, సురేష్ పాల్గొన్నారు.

రేషన్‌దుకాణాల తనిఖీ

సాక్షి ఎఫెక్ట్..

మద్దిపాడు: మండల కేంద్రంలోని 1, 2 రేషన్ దుకాణాలను మంగళవారం రెవెన్యూ అధికారులు తనిఖీ చేశారు. ప్రతి నెల పేదలకు అందించాల్సిన చౌకబియ్యాన్ని తరలిస్తున్న వైనంపై 'అమ్ముతాం ఆపేదెవరు' అన్న శీర్షికన సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అధికారులు తనిఖీ చేశారు. తనిఖీల్లో తహసీల్దార్ జనార్ధన్, ఆర్ఐ రాజశేఖర్, ఎన్‌ఫోర్సుమెంట్ డీటీ డేవిడ్ తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శి తీరుపై ఫిర్యాదు

టంగుటూరు: మండలంలోని కాకుటూరివారిపాలెం ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహ ప్రాంగణంలో అవసరం లేకుండా కరెంట్ స్తంభాలు వేయడానికి పంచాయతీ కార్యదర్శి వ్యవహరిస్తున్న తీరుపై కాలనీవాసులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే..కాలనీకి చెందిన సర్వే నంబర్ 5311, పట్టా నం.449లో పట్టాదారు భూమి ఎస్సీ కాలనీకి చెందినదిగా డాక్యుమెంట్ ఉంది. ఆ స్థలంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని వాకింగ్ ట్రాక్‌గా, పిల్లల ఆటస్థలంగా ఉపయోగించుకుంటున్నారు. అయితే పంచాయతీ కార్యదర్శి మాత్రం ఆ స్థలం పంచాయతీకి రాసి ఇచ్చారని చెబుతూ కాలనీవాసులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని వారు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

గంధ మహోత్సవ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

పామూరు: స్థానిక సీఎస్‌పురంరోడ్డులోని హజరత్ మహబూబ్ సుబాని దర్గా 49వ గంధ మహోత్సవం ఈనెల 12వ తేదీ ఆదివారం నిర్వహించనున్నట్లు దర్గా కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా దర్గా వద్ద కమిటీ సభ్యులు మంగళవారం గంధమహోత్సవ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ పులి నాయబ్‌రసూల్, మీరామొహిద్దీన్, కోడిగుంపల నాయబ్‌రసూల్, షేక్.హాజీగౌస్, పత్తు మస్తాన్, నాయబ్, షేక్.గౌస్‌బాషా, షేక్.గయాజ్, షేక్.మహబూబ్‌పీరా పాల్గొన్నారు.

సురక్షితమైన నీటిని తాగండి

సింగరాయకొండ: సురక్షితమైన నీటిని తాగి ఫ్లోరోసిస్ బారిన పడకుండా జాగ్రత్త వహించాలని జిల్లా ఫ్లోరోసిస్ నివారణ అధికారి వి.అనిల్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల్లో మంగళవారం జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణ నివారణ కార్యక్రమంలో భాగంగా ఫ్లోరోసిస్‌పై అవగాహన కల్పించారు. ఆరోగ్య పర్యవేక్షకురాలు రాజమ్మ, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో వసతులు శూన్యం



తూర్పునాయుడుపాలెంలో ఐబీసీ పెట్రోలు బంకులో గాలి నింపుకుంటున్న వినియోగదారుడు



టంగుటూరు ఇండియన్ పెట్రోలు బంకులో గాలి యంత్రానికి పట్ట కప్పి ఉన్న దృశ్యం

- మరుగుదొడ్లు, తాగునీటి వసతులు కరువు
- దూరం ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు తప్పని ఇబ్బంది
- పట్టించుకోని అధికారులు

టంగుటూరు: సాధారణంగా మనం పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనానికి పెట్రోలు కొట్టించుకుని వెళ్లిపోతూ ఉంటాం. అక్కడ కేవలం పెట్రోలు మాత్రమే దొరుకుతుందని భావిస్తాం. అయితే అక్కడ మరిన్ని సేవలు పొందే అవకాశమూ ఉంది. కానీ చాలా పెట్రోలు బంకుల్లో సేవలు కానరావడం లే దు. కొన్ని చోట్ల టాయిలెట్లకు తాళాలు వేసి ఉంటున్నారు. మరి కొన్ని చోట్ల గాలి గాలి యంత్రాలు పనిచేయడం లేదు. మరుగుదొడ్లు, తాగునీటి నిర్వహణ కోసం ఆయా కంపెనీల యజమాన్యాలు ప్రతి నెలా నిధులు విడుదల చేస్తున్నా వాటిని బంకు నిర్వహకులు ఖర్చు చేయకుండా మింగేస్తున్నారు.

☛ ప్రతి పెట్రోల్ బంకులో ఉచిత గాలి నింపుకునే యంత్రం అందుబాటులో ఉండాలి. టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం జాతీయ రహదారిపై ఉన్న భారత్ పెట్రోల్ బంకులో గాలి నింపే వారు అందుబాటులో ఉండరు. దీంతో పెట్రోలు నింపుకున్న యజమానే గాలి నింపుకోవాల్సిన పరిస్థితి. బీపీసీ పెట్రోల్ కంపెనీ ఓట్‌లెట్‌లోనే సౌకర్యాలు ఇలా ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. అలాగే టంగుటూరులో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో గాలి మెషిన్ ఎప్పుడూ పనిచేయడం లేదు. ఈ పెట్రోల్ బంకుల్లో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం కనిపించవు.

అధికారుల పర్యవేక్షణ లేకే..

పెట్రోలు బంకు మంజూరు చేయాలన్నా, అనుమతులు ఇవ్వాలన్నా తహసీల్దార్, జాయింట్ కలెక్టర్ పరిధిలో ఉంటాయి. అయితే మొదటిలో అన్ని వసతులు అధికారులకు చూపించి అనుమతులు తీసుకుంటారు. ఆ తరువాత వాటిపై పర్యవేక్షణ లేకపోవడంతో వసతుల విషయంలో పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

స్వచ్ఛభారత్‌లో భాగంగా అన్ని పెట్రోలు బంకుల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. అయితే చాలా పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు అందుబాటులో ఉంచడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

ప్రథమ చికిత్స కిట్లు తప్పనిసరి..

ప్రతి పెట్రోలు బంకులో ఫిర్యాదు బాక్సు, రిజిస్టర్ అందుబాటులో ఉంచాలి. అందులో వినియోగదారులు తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చు. ప్రథమచికిత్స కిట్లు ప్రతి బంకు వద్ద ఉండాలి. ప్రజలకు అవసరమైనప్పుడు వాటిని ఉపయోగించుకునే వీలుంటుంది.

> **ఎవ్వరూ పట్టించుకోవడం లేదు**
>
> 
>
> పెట్రోల్ బంకుల్లో వసతుల గురించి ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. వసతుల సంగతి దేవుడేరుగు. గుక్కెడు మంచినీరు కూడా ఉండటం లేదు. వీటి గురించి ఏ అధికారి పట్టించుకోరు.
>
> – బెజవాడ జగదీష్, టంగుటూరు

అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

పామూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మ్యాథ్స్ బోధించేందుకు అర్హులైన అభ్యర్థులు మ్యాథ్స్ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు ఈ నెల 9వ తేదీ లోగా కళాశాల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కె.రాజశేఖర్ తెలిపారు. మ్యాథ్స్ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి కనీసం 50 శాతం మార్కులతో పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, సంబంధిత అవసరమైన అన్ని సర్టిఫికెట్ల కాపీలతో కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

హనుమంతునిపాడు: తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని సీడీపీఓ షేక్ ఆశాబేగం అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహిచంచారు. తొలుత గర్భిణులు, బాలింతలకు సీమంతాలుచేశారు. గర్భిణులు తీసుకోవాల్సిన పోషకాలపై అవగాహనకలిగించారు. కో ఆర్డినేటర్ గోపీ, సూపర్‌వైజర్ షేక్ గౌసియా బేగం, వెంకటలక్ష్మి, సర్పంచ్ కత్తి రాజారావు తదితరులు పాల్గొన్నారు.